# మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం

- గ్రూప్-2 ఎగ్జామ్స్‌కు 46.64 శాతం అభ్యర్థుల హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- ఆలస్యంగా వచ్చిన ఇద్దరికి అనుమతి నిరాకరణ

ఖిలావరంగల్, డిసెంబర్ 15 : వరంగల్ జిల్లాలో నిర్వహించిన గ్రూపు 2 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 11,310 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5,275 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 6,035 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 46.64 శాతం హాజరు నమోదైంది. కాగా, నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సత్యశారద తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ గదులు, వైద్యం తదితర సౌకర్యాలను పరిశీలించారు. అలాగే, అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను ఆమె పరిశీలించారు. కలెక్టర్ వెంట వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ శ్యాంప్రసాద్, సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితరులున్నారు. కాగా, రంగశాయిపేటలోని పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయం కంటే ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు.


గీసుగొండ : రెడ్డిపాలెంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యశారద


వరంగల్ ఏవీవీ కాలేజీ నుంచి పరీక్ష రాసి బయటికి వస్తున్న అభ్యర్థులు

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

గీసుగొండ : గ్రేటర్ 15వ డివిజన్ రెడ్డిపాలెంలోని ఇంఫాంట్ జీసస్ పాఠశాలలో ఆదివారం జరిగిన గ్రూప్–2 పరీక్షను కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాట్లను పరిశీలించి అధికారులు, పోలీసులకు పలు సూచనలు ఇచ్చారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, డిసెంబర్ 15 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌లో వినతులు అందజేయాలన్నారు. అధికారులు సకాలంలో గ్రీవెన్స్‌కు హాజరుకావాలన్నారు.

## హెచ్‌సీఏ పోటీలకు ఓని సుకుమార్ ఎంపిక



కాశీబుగ్గ, డిసెంబర్ 15 : నగరంలోని కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ఓని సుకుమార్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల హనుమకొండలోని రెడ్డిపురం టీవీవీఎస్ సుకాంత్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్–14 క్రికెట్ పోటీల్లో సుకుమార్ అత్యంత ప్రతిభ కనబరచగా అతడిని ఎంపిక చేసినట్లు వరంగల్ డీఎస్‌డీవో టీవీఎల్ సత్యవాణి తెలిపారు. ఈ సందర్భంగా సుకుమార్‌ను వరంగల్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, కోచ్ సుమన్, మేనమామలు పల్లకొండ శ్రీనివాస్, చంద్రమోహన్, హరికుమార్ తదితరులు అభినందించారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Kasthuri Krishnam Raju S/o: Chinna Ailaiah, Age 38 years, Occ: Agriculture, .R/o: H.No. 1- 8. Jagannathapur, Jeelugula village Elkathurthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any ny claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that the Parcel of House admeasuring 539.291 Square yards, Mangloor Tiles Plinth Area 647.68 Square feet's, bearing H.No. 1-10, within the boundaries on: North: House of Kasthuri Karre Rajaiah & Vallepu Sudhakar, South: GP Rond East: Jagannathpur to Kothulanaduma Main Road West: House of Kasthuri Odelu.
Is situated Jagannathpur village, Jeelugula (Revenue village) Elkathurthy mandal of Hanamakonda dist
Date: 15-12-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
# 20-123/1, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Lingala Akhil. S/o: Sampath, Age 25 years. Occ: Agriculture, R/o: H.No. 1-110, Chantaiahpally village Kothakonda Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims. charges mortgages Sale agreements Court Attachinent, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

All that the Residential House with open place property bearing G.P House No. 1-1/85/4/5, to an extent of 270.86 Square yards equivalent to 226.47 Square meters, Bengulore Tiles Plinth Area 326.25 Square feet's, within the boundaries on:
East: Open place of Pandilla Shankar Reddy
West: GP Road, North: House of Lingala Narender
South: House of Ambala Thirupathi.
Is situated Chantaiahpally H/o. Kothakonda village of Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 15-12-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
# 20-123/1, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK SEPTIC TANK CLEANING

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## బస్సును ఢీకొట్టిన కారు.. ఒకరికి గాయాలు

గీసుగొండ, డిసెంబర్ 15 : మండలంలోని వంచనగిరి శివారులోని కోట గండి వద్ద నర్సంపేట నుంచి వరంగల్ వెళుతున్న ప్యాసింజర్ ఆటోను ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును కారు ఢీకొట్టింది. దీంతో కారు నడుపుతున్న కృష్ణమూర్తి తలకు గాయం కాగా, పక్క సీట్లో కూర్చున అతడి భార్యకు ఎలాంటి గాయాలు కాలేదని ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు. కృష్ణమూర్తి వరంగల్ శివనగర్ చెందిన వాడని, గాయాలైన అతడిని 108 వాహన ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు తెలిపారు. కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు.

## ఓమ్నీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

గీసుగొండ, డిసెంబర్ 15 : మండలంలోని దస్రుతండా శివారు ప్రధాన రహదారిపై వరంగల్ నుంచి నర్సంపేటకు వెళుతున్న ఓమ్నీ వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో వాహనం వెనుక భాగం ధ్వంసమైంది. ఓమ్నీ వాహనం డ్రైవర్ సతీశ్ తలకు గాయం కావడంతో స్థానికులు అతడిని దవాఖానకు తరలించారు.

## అనారోగ్యంతో జీపీ ఉద్యోగి మృతి


బాలరాజు(ఫైల్)

గీసుగొండ, డిసెంబర్ 15 : మండలంలోని నందనాయక్ తండా శివారు గోప్యతండాకు చెందిన జీపీ ఉద్యోగి భూక్యా బాలరాజు(28) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. బాలరాజు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి దహన సంస్కారాలకు బాధిత కుటుంబానికి రూ.10వేలు అందజేశారు.


బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నర్సంపేట, డిసెంబర్ 15 : మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన మేకల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మిట్టగడుపుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 75 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లుబెల్లి విజయ–ప్రతాప్‌రెడ్డి, నాయకులు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, భీరం మాధవరెడ్డి, తిరుపతి, పెండ్యాల మునేందర్, భిక్షపతి, మధుసూదన్, రవి, రాజు, శంకర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.


కార్పొరేటర్ కావటి కవితను సన్మానిస్తున్న కాలనీవాసులు

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

పోచమ్మమైదాన్, డిసెంబర్ 15 : వరంగల్ 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్ అన్నారు. స్థానిక బాలాజీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాలనీలో ఇప్పటికే సీసీ రోడ్ల పనులు పూర్తి కావొస్తున్నాయన్నారు. అలాగే, ఇంటర్నల్ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి

కాశీబుగ్గ, డిసెంబర్ 15 : మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వెంకట్రామ జంక్షన్‌లో ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీసాల ప్రకాశ్, సోమిశెట్టి ప్రవీన్, జారతి రమేశ్, పోలేపాక యాకుబ్, ఓడపల్లి రవి, శ్యామల మార్క్, ఒంటెద్దుల శ్రీకాంత్, భిక్షపతి, కుమారస్వామి, ఉపేందర్ పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి


మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సాంబయ్య

నర్సంపేట, డిసెంబర్ 15: ప్రభుత్వం ప్రవేశపెట్టే ఇందిరమ్మ ఇల్లు, ఇతర సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జతారకం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య కోరారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సాంబయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వర రమేశ్, శ్రీరాముల పైడితో పాటు మరి కొంత మంది ప్రతినిధుల బృందం ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి లేక వలసలు పోతున్న నిరుద్యోగ యువతకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఆదేశాల జారీ చేయాలని కోరారు.

# నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**నల్లబెల్లిలో దళిత సంఘాల ఆందోళన**

నల్లబెల్లి, డిసెంబర్ 15 : దళితులపై దాడికి పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలో బాధితులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడుతూ దసరా ఉత్సవంలో మండలంలోని కన్నారావుపేటలో వృత్తిరీత్యా డప్పులు వాయిస్తున్న పలువురు దళితులపై పసుల సహదేవ్‌తోపాటు పసుల తరుణ్ అనే వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్నారు. అయితే, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మూడు నెలలు గడుస్తున్నా నిందితులను అరెస్ట్ చేయలేదన్నారు. ఇదే అదనుగా ఫిర్యాదుదారులను నిందితులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్సై గోవర్ధన్ ఘటనా స్థలానికి చేరకుని, దళిత సంఘాల నాయకులతో చర్చించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు బొట్ల ప్రతాప్, బాధితులు కలకోటి గణేశ్, రాజేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ఆందోళనకారులతో మాట్లాడుతున్న పోలీసులు

# పాలకుల్లో పెరుగుతున్న మనువాద దృక్పథం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 15 : దేశంలోని పాలకుల్లో మనువాద దృక్పథం పెరిగిందని ప్రముఖ కవి, ప్రొఫెసర్ బన్న ఐలయ్య అన్నారు. హనుమకొండ బీఈడీ కళాశాలలో బూర భిక్షపతి అధ్యక్షతన ఆచార్య వాసిరెడ్డి భాస్కర్‌రావు సాహిత్య పురస్కారం ప్రదానోత్సవం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పునఃస్థాపించడానికి కొందరు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాలనలో ప్రజాప్రతినిధులు అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రదర్శించే వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. ప్రముఖ కవి, నవలా రచయిత అంపశయ్య నవీన్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరుగుతోందన్నారు. భారతీయ సమాజంలో కుల నిర్మూలన సాధ్యమయ్యేది కాదని, కులానికి, మతానికి అంతర్గత సంబంధం ఉందన్నారు. సనాతన ధర్మం ముసుగులో ప్రజలను కుల పిచ్చి వైపు మళ్లించడానికి పాలకులు కార్యచరణను అమలు చేస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని పునాది నుంచి అర్థం చేసుకోవడానికి సాహిత్యం, చరిత్రను అధ్యయనం చేయాల్సి ఉందన్నా రు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లేరు వీరస్వామి, వాసిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవార్డు గ్రహీత ప్రొఫెసర్ పులికొండ సుబ్బాచారి, సాహితీవేత్తలు నిధి బ్రహ్మచారి, కావటి వెంకట్, డాక్టర్ మార్క శంకరనారాయణ, విరసం కన్వీనర్ కోడం కుమారస్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ బన్న ఐలయ్య

# నర్సంపేట చేరుకున్న సేవాలాల్ సేన పాదయాత్ర

నర్సంపేట, డిసెంబర్ 15 : గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సేవాలాల్ సేన పాదయాత్ర ఆదివారం నర్సంపేటకు చేరుకుంది. పాదయాత్ర చేపట్టిన నాయకులకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జగన్‌నాయక్, జేత్రం నాయక్, డాక్టర్ ఉదయ్‌సింగ్‌తో పాటు పలువురు యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గిరిజనులకు కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

# 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

నెక్కొండ, డిసెంబర్ 15 : గొల్ల, కురుమల హక్కుల సాధనకై ఈ నెల 19న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో ధర్నాకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గొల్ల, కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి, మరిచి పోయిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జీఎంపీఎస్ ఆధ్వర్యంలో 19న ఇందిరా పార్క్ ఎదుట చేసే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కంచ ఐలయ్య, వీరభద్రయ్య, భూపాల్, బండారి ఐలయ్య, రాకేశ్, విజేందర్, రాజు పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జీఎంపీఎస్ సభ్యులు


ఎంపికైన క్రీడాకారులతో అథ్లెటిక్స్ సెక్రటరీ సారంగపాణి, యుగంధర్‌రెడ్డి

## క్రాస్ కంట్రీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 15 : వరంగల్ జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ సెలక్షన్స్ హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో ఉత్సాహంగా జరిగాయి. ఆదివారం ఉదయం తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి ఎంపిక పోటీలను ప్రారంభించారు. సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారని, ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఊర యుగేందర్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా సీనియర్ పీడీలు వాసుదేవరావు, సాంబమూర్తి, రజినీకాంత్, మహేందర్, బండి కృష్ణమూర్తి, అథ్లెటిక్స్ కోచ్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

# ముగ్గురికి జాతీయ జ్యోతిష్య వాస్తు అవార్డు

వర్ధన్నపేట/పర్వతగిరి, డిసెంబర్ 15 : జిల్లాలో పలువురు జ్యోతిష్యం, వాస్తులో జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. వర్ధన్నపేటకు చెందిన జ్యోతిష్య పండితుడు పోలోజు యుగంధర్‌శర్మతో పాటు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కోజు రామ్మోహనాచార్యులు, చింత నెక్కొండ గ్రామానికి చెందిన మియాపురపు గురు బ్రహ్మాచార్యులకు జాతీయ స్థాయి జ్యోతిష్య వాస్తు అవార్డులు–2024 దక్కాయి. భారతీయ ఆధ్యాత్మిక, వైదిక జ్యోతిష్యం, వాస్తు అవైదీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తమిళనాడులోని పాండిచ్చేరిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారికి సంస్థ ప్రతినిధులు అవార్డులు అందజేసి, సత్కరించారు.


వర్ధన్నపేట : యుగంధర్‌శర్మను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు


పర్వతగిరి : అవార్డు అందుకుంటున్న రామ్మోహనాచార్యులు

## సమాచార హక్కు చట్టం కార్యదర్శిగా కన్నాల రవికుమార్

పోచమ్మమైదాన్, డిసెంబర్ 15 : వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యదర్శిగా కన్నాల రవికుమార్ ఎంపికయ్యారు. ఈ మేరకు సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ, సంస్థ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటపెడుతూ సమాచార హక్కు చట్టం గురించి అందరికీ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గోవర్ధన్


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై గోవర్ధన్

నల్లబెల్లి, డిసెంబర్ 15 : నల్లబెల్లి ఎస్సైగా గోవర్ధన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎస్సై ప్రశాంత్ బాబు గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో హనుమకొండ మహిళా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై గోవర్ధన్ వచ్చారు. ఈ మేరకు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో గోవర్ధన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కురుమ కుల పరపతి సంఘం కమిటీ ఎన్నిక

కరీమాబాద్, డిసెంబర్ 15 : శ్రీ బీరన్నస్వామి కురుమ కుల పరపతి సంఘం మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ఆదివారం కరీమాబాద్‌లోని బీరన్నస్వామి ఆలయంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా కంకల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కడారి కృష్ణ, కోరె కుమారస్వామి, సెక్రటరీగా మురికి కుమార్, కోశాధికారులుగా మురికి రాజు, మురికి చిన్న రవి, ఆర్గనైజర్లుగా యెమ్మ వేణు, కోరె రమేశ్, కార్యవర్గ సభ్యులుగా బండారి రాజేశ్వర్, దయ్యాల వీరేశం, కంచ తిరుపతి, వాసూరి శ్రీను, కాటం సతీశ్‌ను ఎన్నుకున్నారు.


భాగ్యను సత్కరిస్తున్న కురుమ కుల సంఘం నాయకులు

## గోల్డ్‌మెడల్ సాధించిన భాగ్యకు సత్కారం

కరీమాబాద్, డిసెంబర్ 15 : కాంబోడియాలో జరిగిన ఇంటర్నేషనల్ పారాసెట్టింగ్ త్రోబాల్‌లో ఇండియా తరపున ఆడి బంగారు పతకం సాధించిన దయ్యాల భాగ్యను ఆదివారం కరీమాబాద్‌లోని శ్రీ బీరన్నస్వామి దేవస్థానంలో కురుమ కుల సంఘం నాయకులు సత్కరించారు. రానున్న రోజుల్లో భాగ్య మరిన్ని విజయాలను సాధించి, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కురుమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వాకర్స్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

నర్సంపేట, డిసెంబర్ 15 : ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వల్లభ్‌నగర్ మినీ స్టేడియంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌కు బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నెల అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్ గోలి దామోదర్‌రెడ్డి, గొడిశాల భాస్కర్, మునిగాల రవిచందర్‌రెడ్డి, వీరబోయిన శ్రావణ్‌కుమార్, మేడ రాము, పాలడుగుల రవి పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆడెపు సదానందం, పుల్లూరి స్వామిగౌడ్, బానోత్ శ్యాంసింగ్, కోశాధికారి సంకినేని కృష్ణ, బిక్కు నాయక్, రవీందర్, శంకర్‌లాల్, కోదాటి మోహన్ పాల్గొన్నారు.

## సెకండ్ డాక్టర్స్ కాలనీలో కమిటీల ఎన్నిక


కమిటీ సభ్యులను అభినందిస్తున్న కాలనీవాసులు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 15 : వరంగల్ 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీలోని బాలాజీ వెల్ఫేర్ సొసైటీతో పాటు స్థానిక వరద వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. కాలనీ కమిటీ అధ్యక్షుడిగా శ్రీరాం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సింగరికొండ సంతోష్ కుమార్, కోశాధికారిగా జీ జనార్దన్ ఎంపిక కాగా, ఆలయ కమిటీ అధ్యక్షుడిగా సింగరికొండ సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కిషన్‌రావు, కోశాధికారిగా సోమనాథం ఎన్నికయ్యారు. రెండు కమిటీల సభ్యులను కాలనీవాసులు అభినందిస్తూ, పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన అధికారులు

చెన్నారావుపేట, డిసెంబర్ 15 : మండలంలోని జల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ సమస్య కారణంగా సంపంగి రాకేశ్ అనే బాలుడు శనివారం మృతి చెందినట్లు స్థానికులు ఆరోపించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక విద్యుత్ సిబ్బంది ఆదివారం గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. మృతిచెందిన బాలుడి ఇంటిని పరిశీలించారు. కార్యక్రమంలో లైన్‌మన్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు మహేశ్, హేమంత్, స్థానికులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీమాబాద్, డిసెంబర్ 15 : దాదాపు 36 ఏండ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒక్క చోట చేరుకున్నారు. సరదాగా ఆడి పాడి ఆనందంగా గడిపారు. చిన్నతనంలోని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కరీమాబాద్ బొమ్మలగుడి సమీపంలోని భవానీ పాఠశాలలో 1988–89లో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు దసరారోడ్‌లోని మున్నూరుకాపు పరపతి సంఘం భవనంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు ఏడాది పాటు కృషి చేసి, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.